ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే ఫుడ్ పాయిజన్

- రేవంత్‌రెడ్డి గురుకులాలపై నిర్లక్ష్యం వీడాలి
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రవిగౌడ్

మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రవిగౌడ్

సిరిసిల్ల టౌన్, మార్చి 21 : ప్రభుత్వ నిర్లక్ష్యంతో గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ కేసులు రోజురోజుకు పెరుగుతున్నాయని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవిగౌడ్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం సిరిసిల్లలో ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిజామాబాద్ జిల్లా వర్ని మండలం కోటయ్య క్యాంపస్‌లోని ఎస్సీ సంక్షేమ వసతి గృహంలో ఫుడ్ పాయిజన్ కావడంతో 23 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ వేదికగా గురుకులాల విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం పని చేస్తున్నదని కాంగ్రెస్ మంత్రులు చెప్పిన మాటలు అన్ని అబద్దాలే అని స్పష్టమవుతుందన్నారు. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ నాయకత్వంలో గురుకుల వసతి గృహాలు దేశంలోనే ఎక్కడా లేని విధంగా సంపూర్ణ మౌలిక వసతులతో నిర్వహించారని కొనియాడారు. గురుకులాల్లో చదువుకునేందుకు గత ప్రభుత్వంలో విద్యార్థులు పోటీపడగా, ప్రస్తుత గురుకులాలు అంటేనే భయపడేలా తయారయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఫుడ్ పాయిజన్ ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం పకడ్బందీ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేకుంటే కేసీఆర్, కేటీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ విద్యార్థుల సమస్యలపై కొట్లాడేందుకు ముందు వరుసలో ఉంటుందని హెచ్చరించారు. జిల్లా నాయకుడు మట్టే శ్రీనివాస్, ముగ్ధం అనీల్‌గౌడ్, నామాల శ్రీకాంత్, గడ్డం రాకేశ్, కస్తూరి సాయి, అసీం, అక్రం, వెంకటేశ్ ఉన్నారు.

బీసీ జాతీయ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడికి సన్మానం

వేములవాడ, మార్చి 21: బీసీ జాతీయ సంఘం యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షునిగా నూతనంగా నియామకమైన వేములవాడ నియోజకవర్గానికి చెందిన దండు వినోద్‌ను శుక్రవారం వేములవాడ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ వేములవాడ వేములవాడ యువజన విభాగం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ నాయకులు వెంగళ శ్రీకాంత్ గౌడ్, యువజన నాయకులు మంతే సందీప్, కొమిరే వెంకట సాయి, లింగం రాకేశ్, శివ సాయి, రమేశ్, వంశీ ఉన్నారు.

సెస్‌ను సందర్శించిన జర్మనీ బృందం

సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు పరిశీలన


సిరిసిల్లలో సెస్ పాలకవర్గంతో జర్మనీ బృందం

రాజన్న సిరిసిల్ల, మార్చి 21 (నమస్తే తెలంగాణ) : ఇండో, జర్మనీ సహకారంతో సిరిసిల్ల సహకార విద్యుత్ సంస్థలో సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి. దీనిలో భాగంగా జర్మనీ అహార వ్యవసాయ మంత్రిత్వశాఖ, ప్రొన్స్హోఫర్ హెయిన్‌రిచ్ హార్ట్జ్ ఇనిస్ట్యూట్ జర్మనీ బృందం శుక్రవారం సిరిసిల్ల సెస్‌ను సందర్శించింది. పాలకవర్గ చైర్మన్ చిక్కాల రామారావు, అధికారులతో కలిసి సెస్ పరిధిలో విద్యుత్ సబ్‌స్టేషన్లు పెద్దూరులోని 220కేవీని పరిశీలించారు. అనంతరం సిరిసిల్ల సహకార విద్యుత్ సంస్థ కార్యాలయానికి చేరుకుని పాలకవర్గంతో బేటీ అయ్యారు. జర్మనీ ప్రతినిధుల బృందంలోని రెబాక, మార్టిన్, సెవాన్, సెబస్టన్, డాక్టర్ రఘులు సెస్ పనితీరును ప్రశంసించారు. సెస్ పరిధిలోని వినియోగాదారుల సంఖ్య, వ్యవసాయ మోటార్లు, పరిశ్రమలు, గృహ అవసరాలకు సంబంధించి విద్యుత్ కనెక్షన్లు, వ్యవసాయం నడుస్తున్న తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటాధనం 60 శాతం, జర్మన్ డెవలప్ బ్యాంకు సహకారంతో సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంటు ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సంప్రదించినట్లు తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు సూచన మేరకు సిరిసిల్లను వచ్చినట్లు చెప్పారు. త్వరలో సిరిసిల్ల సెస్ సోలార్ హబ్‌గా అభివృద్ధి చెందుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకరిస్తే ప్రాజెక్టు త్వరిత గతిన పూర్తి చేస్తామని చెప్పారు. సెస్ చైర్మన్ చిక్కాల రామారావు మాట్లాడుతూ వినియోగదారులు భాగస్వామ్యంతో నడుస్తున్న సహకార విద్యుత్ సంస్థ ప్రస్తుతం ట్రాన్స్‌కో నుంచి విద్యుత్ కొనుగోలు చేసి వినియోగదారులకు విక్రయిస్తుందని తెలిపారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ సెస్ పరిధిలో ఏర్పాటు చేస్తే కరెంటు కొనుగోలు చేసే అవసరం ఉండదన్నారు. సోలార్ ప్లాంట్‌కు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రజల సహకారంతో సెస్ సొంతంగా సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించిందన్నారు. విద్యుత్ ఆదారిత వ్యవసాయం మెట్ట ప్రాంతంలో నడుస్తుందని, అందుకు సోలార్ హబ్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో సెస్ వైస్‌చైర్మన్ దేవరకొండ తిరుపతి, డైరెక్టర్లు దార్నం లక్ష్మీనారాయణ, హరికృష్ణ, రమాదేవీ, ఎండీ విజేందర్‌రెడ్డి, ఏవో శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

కోనరావుపేట : మామిడిపల్లిలో వరి పంటలోని చీడపురుగులను పరిశీలిస్తున్న ఇండో-జర్మనీ బృందం

ఎఫ్‌పీవో రైతుల పొలాల సందర్శన..

కోనరావుపేట, మార్చి 21 : మండలంలోని మంగళ్లపల్లి, మామిడిపల్లి, రామయ్యపల్లి, శ్రీరాములపల్లి గ్రామాల్లోని ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనేషన్ల(ఎఫ్‌పీవో)కు చెందిన రైతుల పంట పొలాలను జర్మనీ బృందం సభ్యులు సందర్శించారు. రైతులు పండించే పంటల్లో పీడిస్తున్న చీడపీడల పురుగుల నివారణ కోసం సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని ఇండో, జర్మనీ బృందం సూచించారు. అనంతరం పంట పొలాల్లో సాంకేతిక పరిజ్ఞానాలను వినియోగిస్తున్న తీరును అభినందించారు. పీజేటీఏయూ పరిశోధన డైరెక్టర్ డాక్టర్ బలరామ్, అగ్‌హబ్ సీఈవో విజయ్ నడిమింటి, అక్రాట్ ప్రాజెక్టు మేనేజర్ ముకేశ్, ఎస్ఈడబ్ల్యూఎస్ కృష్ణ, నాబార్డ్ కరీంనగర్ డీడీఎం జయప్రకాశ్, దిలీప్ పీజేటీఏ యూశాస్త్రవేత్తలు, సొసైటీ చైర్మన్లు కిషన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తే చర్యలు

వేములవాడ, మార్చి 21: సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారాలను ట్రోల్ చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పట్టణ సీఐ వీర ప్రసాద్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. రాజన్న ఆలయంలోని దర్గాకు తాళం వేస్తున్నట్లు ఓ వీడియో గతంలో జరిగిన దానిని ప్రస్తుతం జరిగినట్లుగా సామాజిక మాధ్యమాల్లో ట్రోల్ చేస్తూ తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. పూర్తి సమాచారం తెలియకుండా అవాస్తవాలను సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మెరుగైన విద్య అందించాలి

రుద్రంగి, మార్చి 21: విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలని జిల్లా విద్యాధికారి జనార్దన్‌రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి, పాఠశాలల్లో పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యనందించి, రూచికరమైన భోజనం అందించాలని ఉపాధ్యాయులకు, సిబ్బందికి సూచించారు. మండల విద్యాధికారి రామకృష్ణ, ప్రధానోపాధ్యాయుడు సమ్మిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

సిరిసిల్ల టౌన్, మార్చి 21 : వినియోగదారుల హక్కు చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి రాధిక జైస్వాల్ సూచించారు. ఈ మేరకు శుక్రవారం సిరిసిల్లలోని విద్యానగర్ కమ్యూనిటీ భవనంలో ప్రపంచ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. వినియోగదారులు అందరూ తమ హక్కులను వినియోగించుకోవాలన్నారు. లోక్ అదాలత్ సభ్యుడు చింతోజు భాస్కర్, ఆడెపు వేణు, ఆంజనేయులు పాల్గొన్నారు.

వ్యాస రచనలో విద్యార్థి ప్రతిభ

ఎల్లారెడ్డిపేట, మార్చి 21: సత్యసాయి సేవాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలో గొల్లపల్లికి చెందిన ఎరుపుల మధుశాలిని ఉత్తమ ప్రతిభ చూపి ప్రథమ బహుమతిని సాధించింది. ఇచ్చుట, క్షమించడయే నిజమైన మానవత్వం అనే అంశంపై పోటీ జరుగగా ఆమె ప్రథమస్థానంలో నిలిచినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మురళీధర్, ఉపాధ్యాయులు విద్యార్థినిని అభినందించారు.

23న బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం

ఇల్లంతకుంట, మార్చి 21 : ఈ నెల 23 ఆదివారం రోజున కరీంనగర్‌లోని వీ అన్వేన్షన్‌లో మండల బీఆర్ఎస్ ముఖ్య కార్యాకర్తల సమావేశం ఉన్నందున మండల నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పల్లె నర్సింహా రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సారధ్యంలో పెద్ద సంఖ్యలో పాల్గొని గుండ్ల పల్లిటోల్ ప్లాజా వద్ద బీఆర్ఎస్ కార్యనిర్వాహ అధ్యక్షుడు కేటీఆర్‌కు స్వాగతం పలకాలని అందుకు అందరూ అందుబాటులో ఉండాలన్నారు.

దీక్ష విరమించిన రైతులు

ఇల్లంతకుంట రూరల్, మార్చి 22 : రంగనాయకసాగర్ ఎల్ఎం-6 కెనాల్ నిర్మాణం పూర్తి చేయాలని పెద్దలింగాపూర్ సబ్‌స్టేషన్ వద్ద తంగళ్లపల్లి, ఇల్లంతకుంట మండలాలకు చెందిన 12 గ్రామాల రైతులు చేపట్టిన రిలే నిరాహారదీక్షను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ హామీ మేరకు తహసీల్దార్ ఫారుఖ్ హుస్సేన్ నిమ్మరసం ఇచ్చి విరమింపజేశారు. ప్రభుత్వం ఎల్ఎం-6 కెనాల్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసిందని, మూడు నెలల్లోగా కాల్వ నిర్మాణం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఇరిగేషన్ డీఈ సీతారామరాజు, ఆర్ఐ షఫి, రైతులు అమ్ముల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

బాడీమాస్ ఇండెక్స్‌పై అవగాహన

వేములవాడ రూరల్, మార్చి 21: మండలంలోని అగ్రహారం డిగ్రీ కళాశాలలో ఫిజికల్ ఎడ్యుకేషన్, హెల్త్‌క్లబ్ ఆధ్వర్యంలో బాడీమాస్ ఇండెక్స్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు ప్రిన్సిపాల్ శంకర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల హైట్, వేట్ తీసుకొని వారి బాడీ మాస్ ఇండెక్స్ కనుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ కో ఆర్డినేటర్ కరుణ, శ్రీధర్‌రావు, గోపి, అర్జున్ విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

వీర్నపల్లి, మార్చి21: క్రీడలు మానసికోల్లాసాన్ని ఇస్తాయని డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఏ వెంకటేశ్ సూచించారు. మండలకేంద్రంలో భగత్‌సింగ్ స్మారక విద్యార్థి, యువ జనోత్సవాల ప్రీమియార్ లీగ్ క్రికెట్ పోటీలను శుక్రవారం ప్రారంభించారు. డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మహేశ్, కార్యదర్శి అరుణ్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లారపు అరుణ్, నాయకులు దినర్, వినయ్, రాబిన్సన్, కిరణ్ తదితరులు ఉన్నారు.

అపూర్వ సమ్మేళనం

కోనరావుపేట, మార్చి 21: మామిడిపల్లి ప్రభుత్వ పాఠశాలలో 1989-90లో ఏడో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు శుక్రవారం అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. గ్రామంలోని సీతారామస్వామి ఆలయ ఆవరణలో వేదికను ఏర్పాటు చేసుకున్నారు. పాఠశాలలో ఆ నాడు జరిగిన తీపి జ్ఞాపకాలను నేమరువేసుకున్నారు.

PUBLIC NOTICE

General public is hereby informs my client namely Sana Ravi s/o.yadagiri, aged. 55 Years, Occ: agriculture R/o. Yellareddypet village and Mandal of Rajanna siricilla Dist.TS.
My client says that on 10th March 2025, while travelling by bike, from his house to Yellareddypet old Bus stand. My client purchased land from Mankala Mallesham S/o.Nagaiah through Regd.Sale docummet No.6978/2005/I/1709, dated. 19/11/2005, SRO Siddipet, Survey No.55, plot No-4, extent an area 121 yards. Santhosh nagar-siddipet locality,
Boundaries as: North: Open land of Balije Nagaiah & Rajireddy. South: Open
Plot No. 3 & 6 East: 21 feet Road, West: 5th plot the original link Regd.Sale document No.2001/1986/book-1 of SRO 1709 Siddipet on the name of Budime Thirupathi s/o Durgaiah purchased from MD Shamshoddin s/o. Hussen the above said link document lost at Yellareddypet old bus stand and not traced out, later my client given police complant. If any one find the above link documents please hand over to my client or my office and reward will be paid.
Sd/- **PASULA KRISHNA**
BADE KANTHAIAH & Advocates
Sircilla Cell: 9666033436 , 9618789371

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★శ్రీ ఆగస్త్య విద్యాసంస్థలో పనిచేయుటకు టీచర్స్ కావలెను. అడ్రస్: చైతన్య యువజన సంఘం, భగత్‌నగర్, KNR. ఇంటర్వ్యూ తేది: 23-3-25 న, Cell: 89777 35985/89777 35989.
NTK-0000
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-330663-All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

అకాల వర్షం.. అపార నష్టం..

చందుర్తి, మార్చి 21 : అకాల వర్షం మండల వ్యాప్తంగా అపార నష్టాన్ని, కష్టాన్ని తెచ్చిపెట్టింది. శుక్రవారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన వానకు పంటలు దెబ్బతిన్నాయి. మండల కేంద్రంతో పాటు, మల్యాల, తిమ్మాపూర్, రామన్నపేట, నర్సింగాపూర్, గ్రామాల్లో సుమారు గంటపాటు కురిసిన వర్షానికి వరి పంట నేల కొరిగింది. రైతులు కంటతడి పెట్టారు. పలుచోట్ల దిగుబడి దశలో ఉన్న మామిడికాయలు కాస్త రాలిపోయి మామిడి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. సుమారు గంటపాటు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి వేములవాడ కోరుట్ల ప్రధాన రహదారి మల్యాల

వేములవాడ : పట్టణంలోని రాజన్న ఆలయం ఎదుట కురుస్తున్న వర్షం

చందుర్తి : చెట్టును తొలగిస్తున్న ఎస్సై అంజయ్య, సిబ్బంది

మూలమలుపు వద్ద ఓ చెట్టు నేలకొరిగింది. రాకపోకలకు అంతరాయం ఏర్పడడంతో సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ అంజయ్య, సిబ్బందితో కలిసి చెట్టును తొలగించారు.

కోనరావుపేట, మార్చి 21 : మండలంలోని అజ్మీరాతండా, వట్టిమల్ల, గొల్లపల్లి, కమ్మరిపేట తండాతో పాటు పలు గ్రామాల్లో రాళ్ల వర్షం కురిసింది. దీంతో వరి పంట పూర్తిగా దెబ్బతిన్నది. సుమారు గంట పాటు ఈదురు గాలులతో కూడిన వర్షం కురియ డంతో రోడ్డుపై చెట్లు నేల వాలాయి. పలు చోట్ల ఎండిపోయిన మిర్చి పూర్తిగా తడిసింది. రైతులు అందోళన చెందగా, కొన్ని చోట్ల వర్షం కురియడంతో వరికి నీరందందని రైతులు సంతోషం వ్యక్తం చేశారు.

వేములవాడ, మార్చి 21: వేములవాడ పట్టణంలో అకాల వర్షం కురిసింది. సుమారు 20 నిమిషాల పాటు ఉరుములు మెరుపులతో వర్షం భారీగా కురిసింది. దీంతో రాజన్న సన్నిధిలో భక్తులు తడిసి ముద్దవగా పరిసర ప్రాంతాలు వరదనీటితో జలమయమయ్యాయి.

వయోవృద్ధులకు హక్కులపై అవగాహన ఉండాలి

ఇల్లంతకుంట, మార్చి 21 : వయోవృద్ధులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం అన్నారు. శుక్రవారం మండలంలోని గాలిపెల్లి పంచాయతీ కార్యాలయ ఆవరణలో వయోవృద్ధులకు వారి హక్కులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వృద్ధులను తమ వారసులు నిర్లక్ష్యం చేస్తే కలెక్టర్‌కు ఫిర్యాదు చేయాలన్నారు. మహిళా సాధికారత కోఆర్డినేటర్ రోజా, జెండర్ స్పెషలిస్ట్ దేవిక, సూపర్‌వైజర్ సూర్యకళ, మల్లారెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ సీనియర్ నేత కట్ట రవి ఔదార్యం..!

కేసీఆర్‌నగర్‌లో టెన్ట్ విద్యార్థులకు ఉచితంగా ఆటో ఏర్పాటు

టెన్ట్ విద్యార్థులతో కట్ట రవి

సిరిసిల్ల రూరల్ , మార్చి 21 : తంగళ్లపల్లి మండలం జిల్లెల్లకు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నేత కట్ట రవికుమార్ తన ఔదార్యం చాటుకున్నారు. తంగళ్లపల్లి మండలంలోని మండపల్లి శివారులోని కేసీఆర్‌నగర్ (డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయం)లో టెన్ట్ విద్యార్థులకు బాసటగా నిలిచాడు. కేసీఆర్‌నగర్‌కు సరైన బస్సులు లేకపోవడంతో, టెన్ట్ విద్యార్థులు పరీక్షలు రాయడానికి ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో రవికుమార్ ముందుకు వచ్చాడు. వారి కోసం ఆటో ఏర్పాటు చేసి, పరీక్షలు పూర్తయ్యే వరకు ఉచిత ప్రయాణం కోసం ఏర్పాట్లు చేశాడు. ఈ సందర్భంగా రవికుమార్‌కు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన..

వేములవాడ, మార్చి 21: పట్టణంలోని బోయినపల్లి సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల కళాశాలలో శుక్రవారం అగ్నిమాపక శాఖ అధికారులు అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక అధికారి అనిల్‌కుమార్ మాట్లాడుతూ, ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు వివరించామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సత్యనారాయణ రెడ్డి, సిబ్బంది రాజేంద్రప్రసాద్, చంద్రశేఖర్, ఉపేందర్, ప్రేమ్ చంద్ ఉన్నారు.

ముదిరాజుల ముందస్తు అరెస్ట్

వేములవాడ, మార్చి 21 : ముదిరాజులను బీసీ డీ నుంచి బీసీ ఏలోకి మార్చాలని రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా, వేములవాడ ముదిరాజులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.ఈ సందర్భంగా జిల్లా ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు చొక్కాల రాము మాట్లాడుతూ, రాష్ట్రంలోనే అత్యధిక జనాభా కలిగి ఉన్న ముదిరాజులను బీసీ ఏలోకి మార్చాలని దశాబ్ద కాలంగా పోరాటం చేస్తున్నామన్నారు. దీనిలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డికి వినతి పత్రం అందజేసేందుకు వెళ్తున్న క్రమంలో పోలీసులు అరెస్టు చేశారన్నారు. పట్టణ అధ్యక్షుడు లాలదేవయ్య, యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరశురాములు ఉన్నారు.

డిగ్రీ కళాశాలలో వైద్యశిబిరం

వేములవాడ రూరల్, మార్చి 21: వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లి రోడ్డులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ డిగ్రీ కళాశాలలో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు, అవసరమైన మందుల పంపిణీ, పీసీవోడి, రక్తహీనత, ఐరన్ అధికంగా ఉన్న అహార ప్రాముఖ్యత వంటి ముఖ్యమైన ఆరోగ్య సమస్యలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు స్వప్న, మధు, సాయివైష్ణవి విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు.

తోటి స్నేహితుడి వైద్యానికి ఆర్థిక సాయం

రుద్రంగి, మార్చి 21: తోటి స్నేహితుడి వైద్యానికి ఆర్థిక సాయం చేసి, అండగా నిలిచారు. మండలకేంద్రానికి చెందిన పడాల శ్యామ్ యువకుడు ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. 15 రోజల క్రితం ఆటోబోల్తా పడి తీవ్ర గాయాలై ఆయన మంచానికే పరిమితమయ్యాడు. విషయం తెలుసుకున్న మండల కేంద్రానికి చెందిన 2003-2004 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు తమ స్నేహితుడిని ఆదుకోవాలనే ఉద్దేశంతో తలా కొంత పోగు చేసి రూ. 50 వేలు ఆర్థిక సాయం చేసి, అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు సామ మోహన్, బింగిశెట్టి వెంకటేశ్, ఎలిగేటి ప్రదీప్, పిడుగు సంతోష్, ఈర్ణం నరేందర్, వోటరికారి గణేశ్, చిలగాని కిశోర్, గుండవేణి జలందర్, గడ్డం రాజేశ్ తదితరులు ఉన్నారు.

అర్హులకు ఓటు హక్కు కల్పించాలి : కలెక్టర్

కలెక్టరేట్, మార్చి 21 : జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికీ తప్పని సరిగా ఓటు హక్కు కల్పించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. శుక్రవారం కలెక్టర్‌లో మినీ సమావేశ మందిరంలో ఓటర్ జాబితా సవరణపై రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ఓటర్ జాబితా సవరణ పకడ్బందీగా చేయాలన్నారు. ప్రజాస్వామ్య విలువలు నెలకొల్పేందుకు ఓటర్ జాబితా చాలా కీలకమన్నారు. సరైన ఓటర్ జాబితాతో ఎన్నికలు నిర్వహిస్తే ప్రజాస్వామ్యం నిలబడుతుందన్నారు. ఓటర్ జాబితా, పారదర్శకమైన పోలింగ్ సిబ్బంది, ఈవీఎం యంత్రాలు, బ్యాలెట్ ఎన్నికల వ్యవస్థకు కీలకమన్నారు. జిల్లా పరిధిలో వేములవాడ, సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయని, వాటి పరిధిలో ఇప్పటివరకు 2 లక్షల 30 వేల 157 మంది పురుష ఓటర్లు, 2 లక్షల 47 వేల 977 మంది మహిళా ఓటర్లు, 38 మంది ఇతరులు మొత్తం 4 లక్షల 77 వేల 182 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఓటర్ జాబితా సవరణపై ఎటువంటి సందేహాలు ఫిర్యాదులు సూచనలు ఉన్నా తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు రాధాబాయి, రాజేశ్వర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎలక్షన్ సిబ్బంది రెహమాన్ పాల్గొన్నారు.

నిర్ణీత సమయంలో వస్త్ర ఉత్పత్తులు పూర్తి చేయాలి

సిరిసిల్ల జిల్లా చేనేత వస్త్ర పరిశ్రమకు ప్రభుత్వం కేటాయించిన ఆర్డర్లను నిర్ణీత సమయంలో వస్త్ర ఉత్పత్తులు పూర్తి చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్రభుత్వ ఆర్డర్ల పురోగతిపై సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ వ్యాపారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమగ్ర శిక్ష, సంక్షేమ శాఖలకు సంబంధించి ప్రభుత్వం వస్త్ర పరిశ్రమకు అందించిన ఆర్డర్ల వస్త్ర ఉత్పత్తిని నిర్ణీత సమయంలో పూర్తిచేసి సప్లై చేయాలన్నారు. చేనేత జౌళి శాఖ అధికారి రాఘవరావు, టెస్కో ప్రతినిధి శంకరయ్య, వస్త్ర పరిశ్రమ వ్యాపారులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

కారుణ్య నియామకపత్రాలు అందజేత

సిరిసిల్ల మున్సిపాలిటీలో ప్రజారోగ్య విభాగంలో పని చేసి, మరణించిన వారి వారసులకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కలెక్టరేట్‌లో కారుణ్య నియామకపత్రాలు అందజేశారు. ప్రజారోగ్య విభాగంలో పబ్లిక్ హెల్త్ వర్కర్‌గా విధులు నిర్వర్తించిన సిరిగిరి నర్సింహులు ఉద్యోగి అనారోగ్యంతో 2020లో మరణించగా, వారి కుమారుడు సిరిగిరి రాజుకు ఉద్యోగ నియామకపత్రం అందజేశారు. అలాగే అదే విభాగంలో పబ్లిక్ హెల్త్ వర్కర్‌గా విధులు నిర్వర్తించిన నగునూరి నాంపల్లి అనారోగ్య కారణాలతో 2023లో మరణించగా, అతడి భార్య ఎన్ లతకు ఉద్యోగ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు కలెక్టర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

తాగు నీటి సమస్యను పరిష్కరించాలి

గంభీరావుపేట, మార్చి 21: మండల కేంద్రంలోని ఆయా వార్డుల్లో తాగునీటి సమస్యను పరిష్కరించాలని శుక్రవారం కాలనీ వాసులు ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. 9,11వ వార్డులలో మిషన్ భగీరథ నీళ్లు ఐదు రోజులకు